క్లుప్తంగా

నేటి సమావేశాన్ని జయప్రదం చేయండి



తాడేపల్లి రూరల్: పాత గుంటూరు, బీఆర్ అంబేడ్కర్ స్టేడియం పక్కన గల ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళవారం జరుగనున్న సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం తాడేపల్లి నగర కమిటీ అధ్యక్షులు ఉండవల్లి పార్థసారథి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రజక అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జా సుబ్బారావు, మంగళగిరి తాడేపల్లి నగర కార్యదర్శి పాగోలు శ్రీనివాసరావు, సభ్యులు తాడేపల్లి సాంబశివరావు, తుమ్మపూడి శివయ్య, ఎం.నరసింహారావు, కొడాలి శ్రీనివాసరావు, బాల వెంకయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రమ ఫలించాలి



తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షల శ్రమ త్వరలోనే ఫలించాలని ఆశిస్తున్నామని సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, ఆదినారాయణ అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని బ్రహ్మానందరపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారానికి 230వ రోజుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పిచ్చయ్య, నాగేశ్వరరావు, సుబ్బారావు, కార్మికులు వేముల లక్ష్మి, సారమ్మ, మల్లేశ్వరి, ఇమాంబి తదితరులు పాల్గొన్నారు.

లిడ్‌క్యాప్ ఆధ్వర్యంలో బహిరంగ సభ



తాడేపల్లి రూరల్: ఆంధ్రప్రదేశ్ లిడ్‌క్యాప్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళగిరి నగర పరిధిలోని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద సోమవారం చర్మకారులు, డప్పు కళాకారులతో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ లిడ్‌క్యాప్ పరిరక్షణ సమితి నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ బుల్లా రాజారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని అన్యాక్రాంతమవుతున్న లిడ్‌క్యాప్ భూములను పరిరక్షించాలని కోరుతున్నామన్నారు. ప్రతి జిల్లాలో లెదర్ పార్క్‌లను నిర్మించాలని, డప్పు కళాకారులు, చర్మకారులకు ఋణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చర్మకార సేవా సంఘం నాయకులు అద్దేపల్లి క్రిష్టాఫర్, ఎస్.బుల్లిబాబు, బేతపూడి సోనీ, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫేస్ యాప్ రద్దు చేయాలని వినతి



ఫిరంగిపురం: గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు రోజూ వేస్తున్న ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల సీఐటీయూ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సెంటర్ నిర్వహణకు ఒక యాప్ మాత్రమే నిర్వహించాలని చెప్పారు. అనంతరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు విజయ, నందిని, సన్నీ, మంజుల, అల్లాబీ, లక్ష్మీ, అఖిల పాల్గొన్నారు.

నేడు బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమం

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయం ఎదురు గల తమ్మా ఎన్‌క్లేవ్ ఫంక్షన్ హాలులో సోమవారం నిర్వహించాల్సిన బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమం వాయిదా పడింది. ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డిలు తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త వనమాబాల వజ్రబాబు (డైమండ్‌బాబు) హాజరవుతారని చెప్పారు.

కూటమి వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

- అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను మోసం చేయడం బాబుకు అలవాటే
- వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి

తాడేపల్లి రూరల్: కూటమి వైఫల్యాలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా చైతన్య పరచాలని మంగళగిరి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి(డీవీఆర్) అన్నారు. సోమవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్‌సెంటర్ (కొత్తూరు) వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి అధ్యక్షతన బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేమారెడ్డి మాట్లాడుతూ.. పట్టణ, మండల, వార్డు స్థాయిలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయా ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అమలు కాని విధానంపై ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్‌ను ఏ విధంగా స్కాన్ చేయాలి.. ఆ కుటుంబానికి నష్టం జరిగిందో తెలియజేసే విధానాన్ని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి మేకా వెంకటరామిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిన్నపోతుల దుర్గారావు, చిట్టిమల్ల స్నేహసంధ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి విజయశ్రీ, పార్టీ సీనియర్ నాయకులు ఇసుకపల్లి బాలస్వామి (బుగ్గయ్య), రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



తాడేపల్లి సభలో పాల్గొన్న ప్రజలు

ప్రజలను మోసం చేసిన చంద్రబాబు..

మంగళగిరి పట్టణ పరిధిలోని 21వ వార్డులో వైఎస్సార్‌సీపీ మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ అధ్యక్షతన సోమవారం బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు ప్రజలకు చాలా ష్యూరిటీలు ఇచ్చారని.. అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేశారని అన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తూ, అక్రమ కేసులు పెడుతూ ఆనందిస్తున్నారని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు షేక్ మహబూ, గుంటూరు జిల్లా యాక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, గుంటూరు జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరి దామర్ల కుబేరస్వామి, గుంటూరు జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు ఉట్లపాల శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు సంకె సునీత, మంగళగిరి పట్టణ ఎస్సీ విభాగ అధ్యక్షులు మాతంగి బాబు, మంగళగిరి పట్టణ ఎస్టీ విభాగ అధ్యక్షులు జగన్నాథం కల్యాణ్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనకు కృషి

ఫిరంగిపురం: క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రత్తిపాడు టీబీ యూనిట్ వైద్యాధికారి ఎ.హేమంత్ అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ ఆన్స్ తెలుగు మీడియం పాఠశాలలో సోమవారం ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమంత్ టీబీ లక్షణాలు గురించి వివరించారు. ప్రధాన మంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్ ద్వారా క్షత గాత్రులను దత్తత తీసుకొని వారికి జిల్లా లెప్రసీ అధికారులు రూ.700 విలువ గల పోషకాహార కిట్లను వారి చికిత్స పూర్తి అయ్యేంత వరకు అందిస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ప్రధాన మంత్రి ముక్తభారత్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్టీఎస్ సూపర్‌వైజర్ రాంబాబు, హెచ్ ఎస్ రెహమాన్, సీహెచ్‌వో వెంకటరమణ, ల్యాబ్ సూపర్ వైజర్ షేక్.ఫైదుల్లా, సెయింట్ ఆన్స్ పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ ఒట్టి థెరీసమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యుడు హేమంత్

9వ రోజుకు చేరిన కార్మికుల సమ్మె

మంగళగిరి టౌన్: ఇంజినీరింగ్ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, ఇతర కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె సోమవారం నాటికి తొమ్మిదో రోజుకు చేరింది. మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ఎస్‌చెంగయ్య, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు, పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీలు మాట్లాడారు. న్యాయమైన కోరికల కోసం చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఎం.శ్రీనివాసరావు, కె.గోపి, వి.శ్రీనివాసరావు, కేదారనాథ్, ప్రకాష్, సాంబశివరావు, దుర్గారావు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న కార్మికులు

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

తాడేపల్లి రూరల్: తాడేపల్లిలో ఇంజినీరింగ్ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె సోమవారం కూడా కొనసాగింది. కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గేటు సెంటర్‌లో ర్యాలీ నిర్వహించి మానవహారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు పల్లెకృష్ణ, వేముల దుర్గారావులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు డి.వెంకట్‌రెడ్డి, కొండయ్య, శ్రీనివాసరావు, డేవిడ్, కార్మికులు కామాక్షి, మంగమ్మ, సంతోషం, మేరి, రాంబాబు, సువార్త, అనూష తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి ఆషాఢ సారె

తాడేపల్లి రూరల్: నవులూరులో కొలువైన బత్తులవారి గంగమ్మ తల్లి దేవరకు ఆషాఢ సారెను గ్రామ బత్తుల వారి గంగమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సమర్పించారు. బత్తుల నాగరాజు అమ్మవారికి ఆవుదూడతో ఊరేగింపు నిర్వహించగా.. గ్రామంలోని మహిళలు అమ్మవారికి సారెను సమర్పించారు. రుద్రు వారి గంగమ్మ దేవర ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తాడికొండ బత్తుల వారి గంగమ్మ తల్లి దేవర ఆలయానికి బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు బత్తుల నారాయణ, వెంకటేశ్వరరావు, నాగరాజు, శ్రీనివాసరావు, హరిబాబు, చక్రవర్తి యాదవ సంఘం నాయకులు రుద్రు శ్రీనివాసరావు, తోట శ్రీనివాస్‌బాబు, దేశబోయిన వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి సారె సమర్పిస్తున్న భక్తులు

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

దుగ్గిరాల: మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలంటే స్వయం ఉపాధి ద్వారా సాధ్యమవుతుందని దుగ్గిరాల మండల ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. సోమవారం కంఠంరాజుకొండూరు గ్రామంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణను ఆమె ప్రారంభించారు. కుట్టు మిషన్ శిక్షణను మహిళలు నేర్చుకుని స్వయంగా తమ కాళ్లపై నిలబడగలగాలని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నీట మునిగిన పంటలు.. ఆవేదనలో అన్నదాతలు



లాం వద్ద పొలాల్లో చేరిన వర్షపు నీరు



పాములపాడు లో లెవల్ చప్టాపై వరద నీటిలో ఆగిపోయిన కారును లాగుతున్న స్థానికులు

తాడికొండ: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తాడికొండ, తుళ్లూరు మండలాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు, వంకలకు వరద నీరు పోటెత్తడంతో సోమవారం కొండవీటి వాగుకు వరద ఉధృతి పెరిగి పాములపాడు వద్ద ఉన్న లో లెవల్ చప్టాపై నీరు చేరడంతో మండెపూడి, క్రోసూరు వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. నీటిలో దిగి వెళ్లేందుకు యత్నించిన కారు మధ్యలో నిలిచిపోవడంతో స్థానికులు సాయమందించి ట్రాక్టరుకు గొలుసులు, తాళ్లు కట్టి లాగి బయటకు తీశారు. వరద ఉధృతికి కొండవీటి వాగు ప్రవాహం పెరుగుతుండటంతో ఇప్పటికే వందలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ప్రధానంగా తాడికొండ, పెదపరిమి, కంతేరు, నీరుకొండ బాడవ, పాములపాడు పలు గ్రామాల్లో పంటలు పూర్తిగా నీట మునగడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కొండవీటి వాగు ముంపు మళ్లింపునకు ఎలాంటి చర్యలు తీసుకున్న నాథుడు లేకపోవడంతో ఈ ఏడాది కూడా అప్పుల పాలవడం ఖాయమని పలువురు రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఉధృతి ఇలానే కొనసాగితే వరద నీరు రాజధానిని చుట్టుముట్టి ముంచేయడం ఖాయమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

రత్నాల చెరువు సమస్యను పరిష్కరించాలి


తాడేపల్లి రూరల్: మంగళగిరి రత్నాల చెరువులోని శ్రామిక నగర్, భావన ఋషి ఆలయం ప్రాంతాల్లో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్లపై నీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాని సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ అన్నారు. సోమవారం వర్షపు నీరు నిలువ ప్రాంతాలను ఆయన సందర్శించి సమస్యను పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులతో చర్చిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, రత్నాల చెరువు శాఖ కార్యదర్శి ఆకురాతి శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అమరావతి ప్రాంతంలో మంత్రి నారాయణ పర్యటన



తాడికొండ: రాజధానిలో పనులు వేగంగా జరుగుతున్నాయని.. కొన్నిచోట్ల వర్షాల కారణంగా ఇబ్బందులు ఉన్నాయని.. పనులు చేసేందుకు అవసరమైన మ్యాన్ పవర్ 90 శాతం ఉందని.. మెషినరీ ఈనెలాఖరుకు పూర్తిగా వస్తుందని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో ఆయన సోమవారం పర్యటించారు. సీఆర్డీయే ఇంజినీర్లతో కలిసి మంత్రులు, హైకోర్టు, న్యాయమూర్తులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల బంగ్లాలతో పాటు ఆలిండియా సర్వీస్ అధికారుల క్వార్టర్ల నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో పలువురు సీఆర్డీయే అధికారులు, ఇంజినీరింగ్ విభాగాధికారులు పాల్గొన్నారు.

రోడ్లపై పొంగుతున్న మురుగు



తాడేపల్లి రూరల్: మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని ఉండవల్లిలో డ్రైనేజీలు పలుచోట్ల పొంగుతున్నాయి. గత కొంత కాలం నుంచి పారిశుద్ధ్య కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో డ్రైనేజీల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజీ మీద కల్వర్టులు ఉన్న ప్రాంతంలో పేరుకుపోయాయి. దీంతో మురుగు రహదారులపైకి చేరుతోంది. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీలు శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో కరెంటు కష్టాలు



మేడికొండూరు: ప్రజల ఆరోగ్య స్థితిగతులను పరిరక్షించే ఆరోగ్య కేంద్రానికి కరెంటు కష్టాలు వచ్చాయి. మండల పరిధిలోని పేరేచర్ల జంక్షన్‌లోని విలేజ్ హెల్త్ క్లినిక్‌లో గత నెలరోజుల నుంచి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంది. దీంతో ఆరోగ్య సిబ్బంది నానా కష్టాలు పడుతున్నారు. ఉన్న మీటర్లను స్మార్ట్ మీటర్లుగా మార్చుకోవాలని పాత వాటిని తొలగించడంతో ఆరోగ్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పలు వ్యాక్సిన్లు ఆరోగ్య కేంద్రంలోని ఫ్రిజ్‌లోనే భద్రపరుస్తున్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో గర్భిణులు, చిన్నారులకు సంబంధించిన వ్యాక్సిన్లు, పలు రకాల మందులు భద్రపరిచే పరిస్థితి అక్కడ కానరావడం లేదు. ఇంతటి దయనీయ పరిస్థితి ఇక్కడ దాపరించినా ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం గమనార్హం.

ఘనంగా రైతు మహోత్సవ వేడుక

తాడేపల్లి రూరల్: బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ఆధ్వర్యంలో రైతు మహోత్సవ వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముంబాయి బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శుభకర్ విచ్చేశారు. మంగళగిరి రూరల్ పరిధిలోని పెదవడ్లపూడి, నూతక్కి గ్రామాల్లోని బ్రాంచ్‌ల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది రైతులు, మహిళా రైతులు హాజరయ్యారు. శుభకర్ మాట్లాడుతూ.. ప్రజలు బ్యాంకు సేవలను మరింత ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం రైతులకు మొక్కలను విజయవాడ జోనల్ కార్యాలయం అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ద్వారా అందజేశారు. కార్యక్రమంలో విజయవాడ జోనల్ మేనేజర్ బంగార్రాజు, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫెడరేషన్ అధ్యక్షులు నగేష్, డిప్యూటీ జోనల్ మేనేజర్ నవదీప్ మోహంతి, నూతక్కి బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, పెదవడ్లపూడి బ్రాంచ్ మేనేజర్ పూజిత, జోనల్ ఆఫీస్ అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఖాతాదారులకు మొక్కలు అందజేస్తున్న బ్యాంక్ అధికారులు

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ

తాడేపల్లి రూరల్: ప్రాతూరులో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమవుతుందని అన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రాతూరు టీడీపీ గ్రామ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాసరావు, తాడేపల్లి ఎస్ఐలు ప్రతాప్ కుమార్, షేక్ ఖాజావలి, పోలీస్ సిబ్బంది, టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు దాసరి కృష్ణ, నాయకులు పాటిబండ్ల నరసింహారావు, సంకూరి బ్రిడ్జి రాజు, వంశీ, రమేష్, విద్యాసాగర్, సంకూరి నాని, ప్రాతూరు కోటేశ్వరరావు, చొక్కా మధు, ప్రాతూరు సుధారాణి, హేమలత, మరియమ్మ, మల్లేశ్వరి, గుడ్‌న్యూస్ స్కూల్ విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు, విద్యార్థులు

క్రమశిక్షణతో కూడిన విద్యతోనే పరిపూర్ణత

మంగళగిరి టౌన్: విద్యార్థులు చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవడం, క్రమశిక్షణతో మెలగడం ద్వారా పరిపూర్ణమైన విద్యార్థిగా తయారుకావచ్చని.. చదువుతో పాటు సామాజిక స్పృహ, వివిధ అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కేవీఎస్ సాయిప్రసాద్ తెలిపారు. చినకాకాని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో నిలిచిన విద్యార్థులకు మెరిట్ ప్రోత్సాహకాలను అందజేశారు. సింహాద్రి బసవపున్నయ్య జయంతి సందర్భంగా కామ్రేడ్ సింహాద్రి శివారెడ్డి, బసవపున్నయ్య స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదా ప్రతాప్‌రెడ్డి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.రామారావు, గ్రామ పెద్దలు పల్లబోతుల శ్రీనివాసరావు, గాదె పిచ్చిరెడ్డి, స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ బి.నాగేశ్వరరావు, సురేష్, సింహాద్రి, నిర్మల, బి.కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న డాక్టర్ సాయిప్రసాద్

బాధిత రైతులు తమ ఖాతాలను నిర్ధారించుకోవాలి

దుగ్గిరాల: రైతులందరూ తమ అకౌంట్ నంబరు సరిచూసుకుని.. తమదే అని నిర్ధారించుకున్న తరువాతనే తమ బ్యాంకు ఖాతాకు ఆర్‌టీజీఎస్ ద్వారా నగదు అందజేస్తామని సబ్ కలెక్టర్ సంజనా సింహ తెలిపారు. దుగ్గిరాల వ్యవసాయ మార్కెట కమిటీ సమావేశ మందిరంలో సోమవారం కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద పసుపు రైతులు, వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బాధిత రైతులు తప్పని సరిగా తమ బ్యాంకు అకౌంట్‌ను నిర్ధారించుకోవాలని అన్నారు. మరో రెండు రోజుల్లో తెనాలి ఆర్‌డీవో కార్యాలయంలో ఉదయం 9 గంటలు నుంచి సాయంత్ర 3 గంటల వరకు అకౌంట్ సరిచూసుకోవచ్చని ఆమె తెలిపారు.

వినతిపత్రం అందజేత..

ఈమని గ్రామంలో 10 మంది రైతుల దగ్గర నుంచి జొన్న, మొక్క జొన్నను మేడతోటి లక్ష్మణకుమార్ అనే వ్యాపారి తీసుకుని తమకు రావాల్సిన సుమారు రూ.25 లక్షలు ఇవ్వకుండా పరారైనట్లు బాధితులు వాపోయారు. పోలీసులకు సైతం ఫిర్యాదు చేశామని.. తమకు ఆ సొమ్ము ఇప్పించాలంటూ సబ్ కలెక్టరు సంజనా సింహకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఐ.సునీత, యార్డు సెక్రెటరీ జె.వి.సుబ్బారావు, యార్డు చైర్మన్ వి.ఝాన్సీరాణి, కె.శ్రీఅనిత, వి.కృష్ణప్రసాద్, వీఆర్‌వోలు, యార్డు సిబ్బంది పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న బాధిత రైతులు

రైతులకు తక్షణమే న్యాయం చేయాలి

దుగ్గిరాల: పసుపు రైతులకు తక్షణమే నష్ట పరిహారం అందించాలని సీపీఎం ఏపీ పసుపు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్నా శివశంకర్ అన్నారు. సోమవారం దుగ్గిరాల వ్యవసాయ పసుపు యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దుగ్గిరాల శుభం కోల్డ్ స్టోరేజ్ ప్రమాదం జరిగి నేటికి 18 నెలలు కావస్తున్నా, ఇంత వరకూ రైతులకు న్యాయం చేయలేదని ఆయన అన్నారు. సోమవారం అరకొరగా ఇన్సూరెన్స్ సొమ్ము ఇవ్వడం దారుణమని వాపోయారు. కార్యక్రమంలో ములకా సాంబిరెడ్డి, జెట్టి బాలరాజు, వి.కోటిరెడ్డి, ఎస్ చంద్రశేఖర్ బి.అమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలి



మంగళగిరి టౌన్: ఈనెల 23, 24, 25 తేదీల్లో గుంటూరులో జరిగే భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మంగళగిరి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రీనివాసరావు, షేక్ జానీ బాష తెలిపారు. ఈ మేరకు సోమవారం మంగళగిరి న్యూ ఇండియా హోటల్ సెంటర్‌లో మహా సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల కోసం సంఘం అనేక ఉద్యమాలు చేసి సమస్యలను పరిష్కరించిందని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే మహా సభల్లో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.మాబుఖాన్, ఎస్కే రెహమాన్, నంద్రు శివ, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.